# 15

# దమస్కు పట్టణంగావుండే శోభను కోల్పోయింది

## (యెషయా 17)

దమస్కు పట్టణం నిరంతర జనసాంద్రతగల పట్టణముగా ప్రపంచ ఖ్యాతిని పొందినది. అబ్రాహాము కాలములోనే పాత నిబంధనలో ఆ పేరు ప్రస్తావించబడింది, శత్రు సైన్యాలను ఆ సరిహద్దులనుండి తరిమి వేసిన పట్టణం అది (ఆదికాండము 14:15). అతని నమ్మకమైన సేవకుడు ఎలీయెజెరు ఈ దమస్కువాడే (ఆదికాండము 15:2). ఎంత సారవంతపు భూమిగా పేరుగాంచిన నిరంతరం మంచుతో కప్పబడిన హెర్మోను పర్వతానికి తూర్పుగా ఈ పట్టణంవున్నది. అబానాయు, ఫర్పరు అనే రెండు నదులు ఈ పట్టణానికి విస్తారమైన నీటిని సరఫరా చేస్తున్నాయి (2 రాజులు 5:12). ఒక ప్రక్క ఐగుప్తుకు మరోప్రక్క మెసపొటోమియాల మధ్య స్వాభావిక మార్గంలో ఈ పట్టణం ఉనికి కలిగి యుండడంవలన 7వ శతాబ్దంలో ఇదొక వాణిజ్య పరంగాను మిలటిరి స్థావరంగాను పరిగణలోనికి వచ్చింది, ఆరాము (సిరియా)కు రాజధాని నగరంగా వున్నది.

దావీదు దమస్కునకు చెందిన ఆరామీయులను జయించాడు (సిరియనులు అని కూడ పిలువబడతారు) అక్కడ తన బలగాలను నిలిపియుంచాడు (2 సమూయేలు 8:5, 6). క్రీ.పూ. మొదటి వెయ్యి సంవత్సరాల కాలంలో యూదా, ఇశ్రాయేలు రాజులు ఈ ఆరామీయులతో వైరము కలిగియున్నారు. ఎప్పుడైతే ఆహాజు ఈ దమస్కు (సిరియా)కు ఉజ్జీపడడానికి యిష్టపడక తిరస్కరించినప్పుడు మరియు ఇశ్రాయేలు అష్షూరుకు వ్యతిరేకంగాను యుద్ధానికి కాలు దువ్వినప్పుడు దాని కారణంగా (2 రాజులు 16:5-9) సిరియా ఎఫ్రామీయుల యుద్ధం జరిగింది.

### వీగిపోయిన సంధి (17:1-3)[1]

దమస్కును గూర్చిన దేవోక్తి

-దమస్కు పట్టణము కాకపోవలసివచ్చెను  
అది పాడై దిబ్బగానగును  
అరోయేరు పట్టణములు నిర్మానుష్యములగును  
అవి గొఱ్ఱెల మందలు మేయు తావులగును  
ఎవడును వాటిని బెదరింపకుండ మందలు అచ్చట పండుకొనును.  
ఎఫ్రాయిమునకు దుర్గము లేకపోవును  
దమస్కునకు రాజ్యము లేకుండును  
ఇశ్రాయేలీయుల ప్రభావమునకు జరిగినట్లు సిరియాలో నుండి శేషించినవారికి జరుగును  
సైన్యములకధిపతియగు యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు.

అష్షూరు వాడైన తిగ్లత్పిలేసెరు III పై దండెత్తడానికి దమస్కు మరియు ఎఫ్రాయిము

(ఇశ్రాయేలు) రెండు సంధిచేసుకున్నాయి. అందువల్ల, వారుకూడ అదే దురదృష్టాన్ని ఎదుర్కోవలసి వచ్చింది: పతనం రుచి చూచారు (1-3 వచనాలు). ఎవరైనా సరే ప్రభువును హత్తుకొని యుండక కేవలం లోకంలోని శక్తులపై ఆధారపడతారో వారికి ఎలాంటి సరిహద్దు పటిత్వం గాని రక్షణ గాని కల్పించబడదు సుమా!

## బద్ధలైన నిబంధన (17:4-11)

ఆ దినమున యాకోబుయొక్క ప్రభావము క్షీణించి పోవును
వాని క్రొవ్విన శరీరము కృశించిపోవును
చేను కోయువాడు దంట్లు పట్టుకొనగా వాని చెయ్యి వెన్నులను కోయునట్లుండును
రెఫాయీము లోయలో ఒకడు పరిగె యేరునట్లుండును
అయినను ఒలీవచెట్లు దులుపగా పైకొమ్మ చివరను రెండు మూడు పండ్లు మిగిలియుండునట్లు
ఫలభరితమైన చెట్టున వాలు కొమ్మలయందు మూడు నాలుగు పండ్లు మిగిలియుండునట్లు
దానిలో పరిగె పండ్లుండునని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడు.

"ఆ దినమున" (4 వచనం) అనే మాట ఈ అధ్యాయంలో మూడు సార్లు కనబడుతుంది (చూడు 7, 9 వచనాలను). "మహిమను కోల్పోతుంది" అనే మాట ఎవరైతే ప్రభువును హత్తుకొనక వారి వారి శక్తి జ్ఞానాల మీద ఆధారపడతారో వారి గురించి చిత్రీకరించబడింది. తీర్పును గురించి ఈ విధంగా వివరించబడినది, "రెఫాయీము లోయ" (5 వచనం) యెరూషలేముకు బెత్లెహేముకు మధ్య భాగంలో యున్నది. అక్కడ దావీదు ఫిలిష్తీయులను ఓడించినాడు (2 సమూయేలు 5:17-25). అనేక రకాలైన ఆహార ధాన్యాలు ఈ లోయలో పండించడం ప్రసిద్ధిగాంచింది.

"పరిగె పండ్లుండునని" (6 వచనం) అంటే, సంపూర్తి నాశనం యింకా సంపూర్తి కాలేదని గ్రహించనగును. ఈ మాట ద్వారా ప్రజల్లో కొంత ఆదరణకు ఉపశమనం కలుగ వచ్చు. వారు మధ్యధరా ప్రపంచంలో జీవించుచుండడం ద్వారా, ఒలీవలు ఎంత జాగ్రత్తగా పండించాలో అన్న నిపుణతను వారు కలిగియున్నారు. ఆ చెట్లపై మిగల్చబడిన ఆ కొన్ని ఒలీవల ఫలాలు ఆహారానికి చాలా స్వల్పమైనవిగా ఉపయోగపడుతాయి. అయినప్పటికి, ఆ కొద్ది శేషమైన దేవుని ప్రజలు మాత్రము విడిచి పెట్టబడుతారు.

ఆ దినమున వారు తమ చేతులు చేసిన బలిపీఠముల తట్టు చూడరు
దేవతాస్తంభమునైనను సూర్య దేవతా ప్రతిమలనైనను తమ చేతులు చేసిన దేనినైనను లక్షము చేయరు.
మానవులు తమ్మును సృష్టించినవానివైపు చూతురు వారి కన్నులు ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవుని లక్ష్యపెట్టును
ఆ దినమున ఎఫ్రాయిమీయుల బలమైన పట్టణములు
ఇశ్రాయేలీయుల భయముచేత అడవిలోను కొండ శిఖరముమీదను
జనులు విడిచిపోయిన స్థలముల వలె నగును.
ఆ దేశము పాడగును
ఏలయనగా నీవు నీ రక్షణకర్తయగు దేవుని మరచిపోతివి
నీ ఆశ్రయదుర్గమైన నీ శైలమును జ్ఞాపకము చేసికొన లేదు

అందుచేత నీవు రమ్యమైన వనములను నాటుచు వచ్చితివి
వాటిలో అన్యమైన ద్రాక్షావల్లులను నాటితిని
నీవు నాటిన దినమున దాని చుట్టు కంచె వేసితివి
ప్రొద్దుననే నీవు వేసిన విత్తనములను పుష్పింప జేసితివి
గొప్ప గాయములును మిక్కుటమైన బాధయు కలుగు దినమున
పంట కుప్పలుగా కూర్చబడును.

7వ వచనం నాశనం అని చిత్రీకరించడానికి బదులుగా నమ్ముకొనుటకు అని చిత్రించడానికి సరిపోతుంది: మనిషి తన సృష్టికర్తను అభిమానిస్తాడు. " 'ఎన్నికచేస్తాడు' అనే మాట నమ్ముతాడు" అన్న మాటకు సరిపోతుంది.[2] J. Alec Motyer గారు ఆ మాటల భావం గురించి యిలా అంటున్నాడు: "ఎంతో నిలకడగా చూచినట్లయితే, అనగా కేవలం ప్రభువు మాత్రమే ఒకే ఒక నమ్మదగిన వాడని చూడడం అని."[3] యెషయా 51:13 ప్రకారం "సృష్టికర్త" అనబడిన వాడు ఏదో ప్రారంభ సృష్టితో సంతృప్తిపడడము లేదు గాని, ఏ విధంగా అర్థం చేసుకోబడుతుందనగా, ఇశ్రాయేలీయులను తన సొంత ప్రజలుగా చేసుకొన్న దేవున్ని సూచిస్తుంది (యెషయా 45:11; కీర్తనలు 149:2; హోషేయ 8:14).

"బలిపీఠము," "దేవతా ప్రతిమలు,"[4] మరియు "దేవతా స్తంభములు," యివన్ని కూడా దేవునికి సమీపంగా వుండడానికి మానవుడు చేసుకున్న పనిముట్లు, చేతిపని మాత్రమే. ఆ మూడు కూడ కనాను విధానాలు మాత్రమే. ఇవన్ని ఏవిధంగా కూడ నిరుపయోగమైనవని, పనికి మాలినవని రుజువు పర్చబడినవి. ఎవరైతే "తమ్మును సృష్టించిన వానివైపు" (8 వచనం) చూతురో, ఆయనను నమ్ముకుంటారో వారు వారి వారి "బలమైన పట్టణాలు" అడవిలోని "జనులు విడిచిపోయిన స్థలముల వలె నగును" (9 వచనం) అనే దాన్ని చూస్తారు. ఎవరైతే దూలాలను (చెక్కి) కోతకొస్తారో వారి యొక్క దుష్టమైన గుడిసెలు నివాసాలు అని చెప్ప బడింది. యెషయా సంక్షిప్తంగా యిలా అంటున్నాడు. "ఆ దేశం పాడై నిర్జనంగా అవుతుంది" అని.

"... నీవు నీ రక్షణకర్తయగు దేవుని మరచిపోతివి" (10 వచనం) అని అంటున్నాడు. మోషే కూడ ఇశ్రాయేలు ప్రజలను ఎంతో కఠినంగా హెచ్చరించాడు, "నేడు నేను నీకాజ్ఞాపించు ఆయన ఆజ్ఞలను, విధులను, కట్టడలను నీవు అనుసరింపక నీ దేవుడైన యెహోవాను ... మరచెదవేమో" (ద్వితీయోపదేశకాండము 8:11; మరియు చూడు 4:9, 23; 8:19). ఈ భీబత్సమంతటికి కారణం ఇశ్రాయేలు ప్రభువును[5] మర్చిపోవడమే అని ప్రవక్త స్పష్టం చేస్తున్నాడు.

ఇక్కడ యెషయా దేవుని గురించి మాట్లాడుతు, "ఆశ్రయ దుర్గమైన శైలము" అంటున్నాడు. పాత నిబంధనలో, "శైలము" రాయి అంటె బలానికి, శక్తికి, నిలిచియుండునది అని అర్థము. అంతకంటె, అసలు దేవున్నే వివరించడానికి దేవుడే వాడుకున్న పదమైయుంటున్నది. ద్వితీయోపదేశకాండము 32:3, 4లోని మోషే కీర్తన లేక పాట ఈ విషయాన్ని అలంకార ప్రాయాంగా చెబుతుంది:

నేను యెహోవా నామమును ప్రకటించెదను
మన దేవుని మహాత్మ్యమును కొనియాడుడి.
ఆయన ఆశ్రయదుర్గముగా నున్నాడు; ఆయన కార్యము సంపూర్ణము

ఆయన చర్యలన్నియు న్యాయములు
అయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు
ఆయన నీతిపరుడు యథార్థవంతుడు.

అనేక కీర్తనలు ప్రభువును ఒక రాతిగా, శైలంగా చెబుతున్నాయి:[6]

యెహోవా నా శైలము, నా కోట, నన్ను రక్షించువాడు
నా కేడెము, నా రక్షణ శృంగము, నా ఉన్నత దుర్గము, నా దేవుడు
నేను ఆశ్రయించియున్న నా దుర్గము (18:2).

యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా,
నా నోటి మాటలును నా హృదయ ధ్యానమును
నీ దృషికి అంగీకారములగును గాక (19:14).

ఆయనే నా ఆశ్రయదుర్గము ఆయనే నా రక్షణకర్త
ఎత్తయిన నా కోట ఆయనే, నేను అంతగా కదలింపబడను (62:2).

పౌలు కూడ క్రీస్తును గూర్చి యిదే విధమైన అలంకార ప్రాయంగా మాట్లాడినాడు, “ఆత్మ సంబంధమైన బండ” (1 కొరింథీయులకు 10:4).

ఆ ప్రజలు దేవుని మరచుట అనే పాపము వారిని ఎలా తప్పుదోవ పట్టించిందనగా “వారు ఎంతో ఆనంద భరితమైన మొక్కలను మొలిపిస్తూ దానికి వేరే క్రొత్త దేవుడు అన్న పేర్లు పెట్టి ద్రాక్షా తీగెలను వాటికి అల్లుచున్నారు” వారి వారి సొంత ప్రయత్నాలు అనగా మానవ ప్రయత్నాలు దేవుని కోపాన్ని రేపుచున్నవి, అందుచేత అంతావృథా అని చెప్పవచ్చు (11 వచనం). ఏదయినా సరే అది దేవుని విధానమే అయుండాలి కాని అది దేవుని మార్గం కానట్లయితే అంతా వృథా.

## తిరుగుబాటు దేశాలు (17:12-14)

ఓహో బహు జనములు సముద్రముల ఆర్భాటమువలె ఆర్భటించును
జనములు ప్రవాహజలముల ఘోషవలె ఘోషించును
జనములు విస్తారజలముల ఘోషవలె ఘోషించును
ఆయన వారిని బెదరించును
వారు దూరముగా పారిపోవుదురు
కొండమీది పొట్టు గాలికి ఎగిరిపోవునట్లు
తుపాను ఎదుట గిరగిర తిరుగు కసువు ఎగిరిపోవునట్లు
వారును తరుమబడుదురు.
సాయంకాలమున తల్లడిల్లుదురు
ఉదయము కాకమునుపు లేకపోవుదురు
ఇదే మమ్మును దోచుకొనువారి భాగము, మా సొమ్ము దొంగిలువారికి పట్టు గతి యిదే.

వారు చేయు ఆర్భాటము, జనములు “జలముల ... ఘోషవలె ఘోషించును” (12, 13 వచనాలు) చివరకు దానివలన వచ్చే ఫలితమేమియు లేదు.

యెరూషలేమును చుట్టుముట్టిన సన్హెరీబు యొక్క బలిగా నాశనము గురించే యెషయా

ప్రస్తావిస్తున్నాడని చెప్పవచ్చు. వారు సాయంత్రం వేళ "భయాన్ని కల్గిస్తారు" ఆ తర్వాత ఉదయం కనబడకుండా వారు (14 వచనం). (దీని గురించిన వివరణ 2 రాజులు 19:32-37లో చూడు.)

---

సూచనలు

[1]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Publishing Co., 2000), 197, 200 నుండి ఈ పాఠము యొక్క శీర్షికను తీసుకోవడం జరిగింది. [2]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament with an Appendix Containing the Biblical Aramaic* (Oxford: Clarendon Press, 1968), 1043. [3]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 157-58. [4]"దేవతా ప్రతిమలు" కఱ్ఱతో చేయబడినవి. అవి కనానీయుల దేవతను సూచిస్తున్నాయి. సముద్ర దేవత అనేక దేవుళ్ళకు తల్లి అనబడిన బయలు దేవతయొక్క సహచరి అని కొన్ని మూలాలు తెలుపుతున్నాయి. (James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament*, 3d ed. [Princeton: Princeton University Press, 1969], 131 [d.1-4, e.7-13].) [5]యెషయా 51:13; యిర్మీయా 2:32; 13:25; 18:15; యెహెజ్కేలు 23:35; హోషేయ 4:6; 8:14ల్లో దేవుని "మరచిన" విషయాన్ని నేరస్థాపన చేస్తున్నాయి. [6]యిచ్చినవాటితో పాటు వీటిని కూడ చూడండి, 18:31, 46; 28:1; 92:14; 94:22; 95:1; 144:1.

---

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ దేవుని పరిగె ❖❖❖
### (17:1-14)

దమస్కు మరియు ఎఫ్రాయీము (ఇశ్రాయేలు) రెండు అనుబంధ దేశాలు, వాటి రెండింటికి దేవుని నుండి ఒకే రకమైన తీర్పు దిగి రాబోతుంది. దమస్కు ఒక పట్టణంగా విరజిల్లుటకు ఉన్న భాగ్యాన్ని కోల్పోయింది (1 వచనం), మరియు యాకోబు యొక్క మహిమ అంతరించిపోతుంది (4ఎ వచనం). ఎందుచేతనంటే దేవుడు క్రమ శిక్షణ చేస్తున్నాడు, పరిగె విడిచిపెట్ట బడుతుంది (4బి-6 వచనాలు).

ఒలీవను కోయునప్పుడు ఒలీవచెట్లను దులిపి అందులోని పరిపక్వమైన పండ్లు రాలునట్లు చేసి వాటిని పోగుచేసేవారు. ఏదియేమైనప్పటికి చెట్టును దులుపుటవలన చెట్టులోవున్న పండ్లన్ని రాలిపోవు. కొన్ని అందులో మిగిలి ఉంటాయి. యెషయా ఈ అలంకార రూపాన్ని మిగిలే శేషమును గూర్చి తెలుపుటకు ఉపయోగించాడు. దేవుడు ప్రజలందరిని చెరనివాసులుగా చేయుటకు ఉద్దేశించలేదు. "అయినను ఒలీవచెట్లు దులుపగా పైకొమ్మ చివరను రెండు మూడు పండ్లు మిగిలియుండునట్లు ఫలభరితమైన చెట్టున వాలు కొమ్మలయందు మూడు నాలుగు పండ్లు మిగిలియుండునట్లు దానిలో పరిగె పండ్లుండునని ఇశ్రయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడు" (6 వచనం) అని యెషయా అన్నాడు.

కోతకాలంలో ధాన్యం ఎలా సేకరించబడుచున్నదో ఆ విధానాన్ని నాశనానికి పోలుస్తు యెషయా వివరించుచున్నాడు. పాత నిబంధన చట్ట ప్రకారం దేశంలోని బీదలకు పరదేశులకు

పరిగె విడిచిపెట్టబడవలసియున్నది. యెషయా దీని విషయమై యిలా ప్రస్తావించుచున్నాడు, "చేను కోయువాడు దంట్లు పట్టుకొనగా వాని చెయ్యి వెన్నులను కోయునట్లుండును రెఫాయీము లోయలో ఒకడు పరిగె యేరునట్లుండును" (5 వచనం). ఇక్కడ పరిగె ఏరుకోవడం అందుకు సహాయకరంగా వుండుటకు ఒలీవల పండ్లు చెట్లకు విడిచి పెట్ట బడడం పొలంలో ధాన్యపు పనలు విడిచిపెట్టబడడం అనే దాన్ని సూచిస్తూ అదే రీతిగా శేషము విడిచిపెట్టబడుతుంది అని గురుతుగా చెప్పబడింది.

ఈ విడిచిపెట్టబడిన శేషము గురించిన ప్రత్యేకతను బాగా ఆలోచించండి. నమ్మకమైన వారైన ఆ కొద్దిమందే మనకొక సవాలుగా నిలిచి మనలను ఒప్పుకొనేలా చేస్తున్నారు.

*ఈ శేషము ఏమని స్పష్టం చేస్తుందంటే, దేవునికి నమ్మకమైన కొద్దిమంది నిత్యం వుంటారని తెలియజేస్తుంది.* ప్రతి తరంలోను దేవునికి తన నమ్మకమైన సేవకులు వుంటారు. దుష్టత్వం విస్తరించిన జలప్రళయ కాలంలో దేవుడు నోవాహును అతని కుటుంబాన్ని అట్టిపెట్టుకున్నాడు. సార్ధీసు సంఘంలో కూడా తెల్లని వస్త్ర దారులైన వారు కొందరువున్నారు (ప్రకటన 3:4) ఎఫ్రాయిము కూడ ఆ శేషములో ఒకడు.

*ఇక్కడ ఈ శేషము అనేది దేన్ని వివరిస్తుందంటే, మానవుని పాపం వలన దేవుడు తన ప్రణాళికను చెరిపివేయబడడానికి అంగీకరించాడు.* ఆయనకు ఒక ఉద్దేశం వున్నది, అది నెరవేర్చుకుంటూ దేవుడు ముందుకు పురోగమిస్తాడు. ఒక వేళ ఆయన పనివారు ఏదో గుప్పెడు మంది మిగిలినా సరే ఆయన మాత్రం తన ఉద్దేశాన్ని వారి ద్వారా తప్పక కొనసాగిస్తాడు.

*ఈ శేషము గూర్చి మనం ఆలోచిస్తే, దేవుడు మనకు ఎల్లప్పుడు నిరీక్షణ అను గ్రహిస్తాడని,* కష్ట సమయాల్లో సైతం చిమ్మ చీకటి రాత్రిలో సైతం ఆయనకు నిరీక్షణ అందిస్తాడు. రాబోవుచున్న తీర్పు ఎంతో భయంకరమైనది, ఎంతో కఠినమైనది. పట్టణాలు తొలగించబడతాయి, ప్రజలు వేరే దేశాలకు చేరవేయబడతారు. ఈలాంటి నిరాశామయ రాత్రిలో ఏ నిరీక్షణ కలదు? ఔను, శేషమువలననే నిరీక్షణ పుట్టుతుంది.

ఈ శేషము మనకేమని నేర్పిస్తుందటే, దేవుడెల్లపుడు స్వల్పసంఖ్యాకుల ద్వారానే తన పని కొనసాగిస్తాడు గాని ఆయనకు పెద్ద గుంపు పెద్ద సమూహం అవసరం లేదు అంటూ సవాలు చేస్తుంది. తన ప్రజల యొక్క పాప భూయిష్టమైన ప్రజలను ఏ విధంగా ఖాతరు చేయక తన ప్రణాళికను తాను యదా విధంగా కొనసాగిస్తుంటాడు. నిరాశామయ రాత్రిలో సైతం దేవుడు మనలను విడువక తోడుగావున్నాడు అన్న సత్యము మనము ఆలోచిస్తున్న కొద్ది మనలో ఎక్కడా లేని నిరీక్షణ ఉద్భవిస్తుంది. దేవునికి తన శేషము ఎన్నటికి కలిగియుంటుంది అన్న సత్యాన్ని తెలుసుకొంటూ సంతోషించుదుము గాక!